# నేపాల్ లో విజయవంతముగా జరిగిన స్వేచ్ఛాపూరిత మరియు సుహృద్భావపు ఎన్నికలు

నవంబర్ 19, 2013

నేపాల్ లో రాజ్యాంగపు సభ మరియు పార్లమెంట్ కొరకు విజయవంతముగా జరిగిన స్వేచ్ఛాపూరిత మరియు సుహృద్భావపు ఎన్నికలు, శ్రేయోపూర్వకమైన ప్రజాస్వామ్యపు భవిష్యత్తు కొరకు పెట్టుకొన్న నేపాల్ లక్ష్యానికి నిజము చేయుటలో ఒక ముఖ్యమైన అడుగు. ఈ విజయ సాధనకు కారకులైన నేపాల్ ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వము, భద్రత దళాలు మరియు నేపాల్ ఎలెక్షన్ కమిషన్లు అభినందనీయులు. ఎన్నికలలో చెప్పుకోదగ్గ రీతిలో పాల్గొన్న వోటర్ల తీరు, ప్రజాస్వామ్య ప్రక్రియ లో నేపాల్ ప్రజలు పెట్టుకొన్న విశ్వాసాన్ని చూపిస్తుంది.

నేపాల్ ప్రభుత్వపు కోరికపై, ఎన్నికలు సులభతరముగా జరగడానికి అవసరమైన లాజిస్టిక్ సపోర్ట్ ఇవ్వడములో భారత ప్రభుత్వము ఎంతో సంతోషించింది.

నేపాల్ ప్రజల మనోభావాలను గణనలోకి తీసుకొని మరియు అభివృద్ధి పథం లో పురోగతి సాధించే అంశాలతో కూడిన కొత్త రాజ్యాంగము త్వరగా ప్రకటించటమనేది నేపాల్ లో స్థిరత, శ్రేయస్సు మరియు శాంతి కి తోడ్పడుతుందని భారత్ నమ్ముతుంది. ఒక గట్టి స్నేహితునిగా మరియు పొరుగు దేశముగా, నేపాల్ ప్రభుత్వము మరియు నేపాల్ ప్రజలు చేస్తున్న వారి చారిత్రాత్మక కృషి లో మద్దతు చేయడానికి భారత్ సిద్ధముగా వుంది.

న్యూ ఢిల్లీ
నవంబర్ 19, 2013